# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం | 19 | ఏప్రిల్ | 2024 | పేజిలు : 5




## భద్రాచలం దేవస్థానం అధికారుల సేవలు భేష్

- భక్తులకు అసౌకర్యం కలవకుండా నవమి వేడుకలను విజయవంతం చేశారు
- కలిసి వచ్చిన స్వచ్ఛంద సంస్థలకు ధన్యవాదాలు
- దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు

3లో





## కన్నుల పండువగా...

# శ్రీ రామచంద్రుని పట్టాభిషేకం

2లో

- శ్రీరామ నామస్మరణతో మార్మోగిన మిథిలా ప్రాంగణం
- కనులారా వీక్షించి తరించిన భక్తజనం
- స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన గవర్నర్

రాజాది రాజు దశరథ తనయుడు.. రఘువంశ తిలకుడు భద్రాచల శ్రీ సీతారామ చంద్రస్వామి మహాపట్టాభిషేక మహోత్సవం భక్తుల జయ జయ ధ్వానాలు.. వేద పండితుల మంత్రోచ్చారణలు నడుమ గురువారం కన్నుల పండువగా జరిగింది. మహా పట్టాభిషిక్తుడైన భద్రాద్రి రామయ్యను చూసి భక్తులు పరవశించి ఈ జన్మకిది చాలన్నట్లుగా మది నిండా రామయ్యను నింపుకుని తన్మయత్వంలో మునిగితేలారు.

■ భద్రాచలం, ప్రజాజ్యోతి

- జిల్లాలో బయటపడ్డ లంచావతారాలు..
- అవినీతి అధికారుల గుండెల్లో దడ పుట్టిస్తున్న ఏసీబీ దాడులు
- లంచం అడిగితే చాలు ఫిర్యాదు చేస్తున్న ప్రజలు
- ఏసీబీ దగ్గర మరికొంతమంది అవినీతి అధికారుల చిట్టా ఉందా.?

## అవినీతి అధికారులపై...

# ఏసీబీ కొరడా..!







భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి

అవినీతి అధికారుల పాపాలు పండుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలు అంటేనే అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారాయనడంలో సందేహం లేదు. పశువుల రక్తాన్ని జలగల వలే పీడించే తీరుగా అధికారులు అమాయకుల అవసరాన్ని ఆసరా చేసుకుని లంచాల రూపంలో పీడించడం పరిపాటిగా మారింది. అలా విసుకు చెందిన ప్రజలు అవినీతి నిరోధక శాఖను ఆశ్రయిస్తున్నారు. జిల్లాలో కొందరు అధికారులు అవినీతి పాల్పడుతున్నారంటూ వచ్చిన ఫిర్యాదుల పై ఏసీబీ అధికారులు ఉక్కుపాదం మోపారు. గురువారం భద్రాచలం, పాల్వంచ పట్టణాలలో లంచం తీసుకుంటున్న అధికారులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పట్టుకున్న అవినీతి అధికారులను చట్ట పరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈ రైడ్స్‌తో అవినీతి అధికారుల గుండెల్లో

మిగతా 2లో..

# కన్నుల పండువగా శ్రీ రామచంద్రుని పట్టాభిషేకం







**భద్రాచలం, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి**

శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం భద్రాచలంలో కన్నుల పండువగా జరిగింది. ఉదయం స్వామివారికి సుప్ర భాత సేవ, ఆరాధన, బాలభోగం నివేదనా సేవాకాలం, బలిహరణ, మంగళాశాసనం చేశారు. భద్రుని సన్నిధిలో స్వామికి విశేష అభిషేకం నిర్వహించారు. రాజ లాంఛనాలతో గోదావరి నుంచి తీర్థపు బిందెను తెచ్చారు. అనంతరం కల్యాణమూర్తులను ఊరేగింపుగా ఆలయం నుంచి మిథిలాప్రాం గణానికి తీసుకొచ్చారు. మండపానికి సీతారాములు చేరుకోగానే అర్చక స్వాములు నదీ జలాలతో సంప్రోక్షణ చేశారు. అనంతరం దేవనాద రామానుజ జీయర్ పర్యవేక్షణలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య శ్రీరామ మహాపట్టాభిషేకం వేడుకను ప్రారంభించారు. రాజనీతిని తెలియజేసే రాజదండం, రాజముద్రిక, భక్తరామదాసు చేయించిన పచ్చల పతకం శ్రీరాముడికి, చింతాకు పతకం సీతమ్మకు, శ్రీరామమాడ లక్ష్మణ మూర్తికి అర్చకులు భక్తుల జయజయధ్వా నాలు, మేళతాళాలు నడుమ అలంకరించారు. చామరం, బంగారుఛత్రం, దుష్టశిక్షణ కోసం రాజఖడ్గాన్నిరామయ్యకు అందజేశా రు. సామ్రాట్ కిరీటాన్ని స్వామి వారికి అలంకరించే ఘట్టంతో మహాపట్టాభిషేక క్రతువు ముగిసింది. దేవేంద్రుడి కానుకగా ముత్యాల హారం రామయ్యకు అలంకరించారు. ఆ తర్వాత సీతమ్మకు, అక్కడి నుంచి వారి అపరభక్తుడు ఆంజనేయస్వామికి సమర్పించారు. ఇన్ చార్జ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ రాజవస్త్రాలను సమర్పించారు. అష్టోత్తర శతహారతితో క్రతువు ముగిసింది. సీతారాముల కల్యాణం కోసం ముఖ్య మంత్రి దంపతులు లేదా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పట్టువస్త్రాలు సమర్పించడం, మరుసటి రోజు జరిగే పట్టాభిషేక మహో త్సవానికి గవర్నర్ దంపతులు హాజరై పట్టు వస్త్రాలు అందించడం భద్రాచలం ఆలయ ఆనవాయితీ. ప్రత్యేక హెలికాప్ట ర్లో భద్రాచలం చేరుకున్న గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కు ఎండోమెంట్ కమిషనర్ హన్మంతరావు, కలెక్టర్ ప్రియాంక ఆల, ఈవో రమాదేవిల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయనకు అర్చకులు ఆశీర్వచనం ఇచ్చి స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం, జ్ఞాపికను అందజేశారు.







(మొదటి పేజీ తరువాయి)

రైళ్లు పరిగెత్తిత్తున్నారు. వివరాల్లోకి వెళితే ఈనెల 12వ తేదీ మరి సాయి తేజ అనే వ్యక్తి పంచదార బస్తాలను దొంగిలించుగా బ్లూ కోర్టు సిబ్బంది దొంగతనం కేసులో అతనిని పట్టుకొని స్టేషన్ కి తరలించారు. ఇట్టి కేసులో ఎస్సై శ్రీనివాస్ కానిస్టేబుల్ శంకర్ కేసు లేకుండా చూసేందుకు రూ. 30వేలు లంచం కావాలని డిమాండ్ చేశారు. ఈ తతంగాన్ని నవీన్ అనే వ్యక్తి ద్వారా మధ్యవర్తిత్వం చేసి పోలీసులతో సాయి తేజ అనే వ్యక్తిని బెదిరింపులకు గురి చేశారు. ఈ క్రమంలో బాధితుడు ఖమ్మం ఏసీబీ అధికారులను ఆశ్రయించగా గురువారం చాకచక్యంగా ఎస్సై

## అవినీతి అధికారులపై ఏసీబీ కొరడా..!

శ్రీనివాసులు, కానిస్టేబుల్, శంకరు ను మధ్యవర్తిగా వ్యవహరించిన నవీన్ అనే వ్యక్తిని డబ్బులు లంచం తీసు కుంటూ ఉండగా ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి ఖమ్మం తరలించారు..

**పాల్వంచ లోను ఏసీబీకి చిక్కిన మరో ఉద్యోగి**

పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటరమణి కాంపల్లి ఖనికేష్ అనే వ్యక్తి మూడు ఫ్లాట్లు ఎల్ఆర్ఎస్ చేసుకునేందుకు కార్యాల యానికి వెళ్ళగా ఆమె లంచంగా రూ



.30వేలు డిమాండ్ చేశారు. సదరు బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా పక్కా ప్లాన్ ప్రకారం అధికారులు కాంపెల్లి కనకేష్.. టీపీ ఎస్ వెంకటరమణ కి రూ. 15వేలు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ మాట్లా డుతూ కనికేష్ నుండి మూడు ప్లాట్లు ఎల్ఆర్ఎస్ చేసేందుకు ఔట్సోర్సింగ్ ఉద్యోగి ప్రసన్నకుమార్ మధ్య వర్తిత్వం ద్వారా రూ. 30వేలు లంచం డిమాండ్ చేశారని బాధితుడు కనికేష్ రూ. 15వేలు ఇస్తుండగా రెడ్ హ్యాం డెడ్ గా పట్టుకున్నామని సదరు ఉద్యో గి ,బాధితుల కాల్ డేటాను పరిశీలిం చిన మీదట కేసు నమోదు చేసి ఖమ్మం తరలిస్తున్నట్లు తెలిపారు.

**ఏసీబీ వద్ద మరికొంత అవినీతి అధికారుల చిట్టా ఉందా.?**

జిల్లాలో వివిధ కార్యాలయాల్లో కొంద రు అధికారులు కిందిస్థాయి సిబ్బంది పనులు కోసం తమ వద్దకు వచ్చిన వారి నుంచి డబ్బులు కోసం వేధిస్తు న్నారని ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. ఇంకా కొంతమంది అధికారులు అయితే డబ్బులు తీసుకుని కూడా పనిచేయడం లేదని కొందరు వాపోతున్నట్లు తెలుస్తోంది.. తాజాగా ఏసీబీ అధికారులు దాడుల్లో ఇప్పుడు ఉద్యోగులు పట్టుబడటంతో మరి కొంతమంది అధికారుల చిట్టా ఏసీబీ దగ్గర ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి.. మరొకరికి గాయాలు

**అశ్వారావుపేట, ప్రజాజ్యోతి:**

ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో యువకుడు అక్కడకక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం అశ్వారావు పేట పట్టణానికి చెందిన లోకాల రాము (20) స్నేహితుడు జిల్లా బాను తో కలిసి ద్విచక్ర వాహనంపై ఊట్లపల్లి వెళ్లి వస్తుండగా భద్రాచలం వైపు వెళ్తున్న కుక్కునూరు కి చెందిన కారు ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొనడంతో రాము అక్కడికక్కడే మృతి చెందగా భానుకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు గాయపడిన భానుని అశ్వారావుపేట గవర్నమెంట్ హాస్పటల్ కు తీసుకువెళ్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై శ్రీరాముల శ్రీను మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. గాయపడిన భాను పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించారు. మృతుడి తండ్రి తిరుపతి రావు ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే తిరుపతిరావుకి రామ,లక్ష్మణులు అనే ఇద్దరు కవల పిల్లలు ఒక్కరోజు కూడా ఒకరినొకరు విడిచి ఉండేవాళ్లు కాదు. గురువారం సాయంత్రం లక్ష్మణుడికి రాముడు ఒక గంట పని మీద బయటకు వెళ్తున్నాను తిరిగి వెంటనే వచ్చేస్తాను అని చెప్పి వెళ్లాడని తమ్ముడు లక్ష్మణుడు చెప్తూ కన్నీరు మున్నీరుగా వినిపించిన తీరు అందర్నీ కంటతడి పెట్టించింది.

## సీనియర్ జర్నలిస్టు అయిత శేషగిరికి అభినందనలు వెల్లువ

**ములకలపల్లి, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి:**

మండల కేంద్రం లో గల అభయాంజనేయస్వామి ఆలయంలో గత 30 సంవత్సరాలు గా సేవలందిస్తున్న కేతేపల్లి నాగరత్నం సేవలను పత్రికాముఖంగా తెలియజేసి, మండల ప్రముఖుల చేత ఆమెను సన్మానించి, ఆర్థిక సహాయం అందేందుకు సహకరించిన సీనియర్ జర్నలిస్టు అయిత శేషగిరిరావు ను అభినందించిన ఆలయ కమిటీ ఛైర్మెన్ శనగపాటి రవి, మండల ప్రముఖులు బత్తుల అంజి, నరాటి ప్రసాద్, పుల్లూరు వేణు, శనగపాటి అంజి, బిఆరఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బిక్కుమల్ల సుధాకర్ ఆంజనేయ స్వామి దేవాలయం మహిళా కమిటీ అధ్యక్షురాలు పుల్లూరు జయశ్రీ, ఎంపీటీసీ శనగపాటి మెహ్రామణి, పువ్వాల లాలితారావు, శ్రీరాములు నాగేశ్వరరావు తదిరులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు అయిత శేషగిరి రావు మాట్లాడుతూ తనకు సహకరించి కేతగాని రత్తమ్మకు ఆర్థికసహయం అందజేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# గ్రంథాలయానికి శంకుస్థాపన

**– పేద విద్యార్థుల చదువులే తమ లక్ష్యం**

**బూర్గంపాడు, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి**



నిరుపేద విద్యార్థుల చదువులే తమ లక్ష్యం అని బోరంపల్లి బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ వారు అన్నారు. గురువారం చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రంథాలయం నిర్మానానికి శంకుస్థాపన నిర్వహించారు. చేయూత ట్రస్ట్ పెట్టి అనది కాలంలోనే జిల్లాలో మంచి గుర్తింపు పొంది ప్రజల ఆదరణ పొందుతుందని గ్రామ పెద్దలు అన్నారు. నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి వేళల్లో బుక్స్ కొనుక్కొని చదువుకునే పరిస్థితి లేకపోవడంతో చాలామంది చదువుకోవాలని ఆసక్తి ఉన్న ఆర్థిక స్తోమత లేక చదువును మధ్యలోనే ఆపుతున్నారని అలాంటి నిరుపేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని చేయూత ట్రస్టు ఆధ్వర్యంలో బంజరు గ్రామంలో ఒక గ్రంథాల నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి బహుత్రమైన కార్యక్రమానికి తమని ఆహ్వానించినందుకు చేత ట్రస్ట్ వారికి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చేయూత ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు, ట్రస్ట్ చైర్మన్ లక్ష్మీనారాయణ రెడ్డిలు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే విద్య లో రాణిస్తేనే ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. దానితో పాటు సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉంటే ఆ కుటుంబం వెనక్కి చూసుకోవాల్సిన అవసరం లేదన్నారు. అలాంటి ప్రాధాన్యమైన విద్య ,వైద్య రంగాలను ఎంచుకొని నిరుపేద కుటుంబాలకు చేయూత ట్రస్టు అండగా ఉంటూ ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తూ వారి అభివృద్ధిలో తోడ్పాటు అందిస్తూ ముందుకెళ్లటమే తమ ట్రస్టు లక్ష్మన్నారు. గ్రంథాలయం నిర్మాణంతో పూర్తి చేయకుండా పేద విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ప్రాముఖ్యత కలిగిన బుక్స్, పలు ఉద్యోగాలు పొందే కోచింగ్ బుక్స్, వీటితోపాటు పిల్లలకు జనరల్ నాలెడ్జ్ ఇచ్చే బుక్స్ ప్రపంచంలో సాంకేతిక పరంగా అభివృద్ధి చెప్పే కొన్ని డిక్షనరీలు ఈ గ్రంథాలయంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ట్రస్ట్ సమిష్టి నిర్ణయం ప్రకారమే ముందుకెళ్లటంతో విజయం సాధిస్తుందన్నారు. అనారోగ్యంతో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న అభాగ్యులకు చేయూత ట్రస్ట్ ఆర్థిక సహాయం చేయడమే కాకుండా పలువురి చేత సహాయ సహకారాలు అందిస్తూ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ఇంటికి వచ్చిన దాఖలు ఉన్నాయన్నారు. అలాంటి సమయంలో చేసే కార్యక్రమాలలో ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరు కూడా సేవా గుణం కలిగి పలువురికి సాహసం అందించే విధంగా అడుగులు వేయాలని కోరారు. తమ ట్రస్టు ను ఆదర్శంగా తీసుకొని పలు గ్రామాలలో త్వరలో రెండు మూడు ట్రస్టులు కు పునాదులు పడుతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ గ్రామస్తులు కైపు సుబ్బరామి రెడ్డి, మేడం లక్ష్మీనారాయణ రెడ్డి, అలవాల సీతారామరెడ్డి, సా రెడ్డి దామోదర్ రెడ్డి, మేడం పుల్లారెడ్డి, యన్నం వెంకటేశ్వర్లు, బత్తిన కరిమెళ్ళ బాబు, పొక్కుల రవి, తమ్మినేని శ్రీనివాసరావు, దారా ప్రతాప్, బాల నాగిరెడ్డి, బిల్లా శ్రీనివాస్ ,నేస్తం ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండారెడ్డి, చేయూత ట్రస్ట్ కైపు నాగిరెడ్డి, జక్కిరెడ్డి మల్లారెడ్డి,బి వెంకటరామిరెడ్డి, అనీఫ్,బొబ్బల వెంకటరామిరెడ్డి, గాది నర్సిరెడ్డి, సాయి, బాలు, కామీరెడ్డి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే కూనంనేనికి వినతి



**ములకలపల్లి, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి:**

విద్యుత్, మంచినీరు, రహదారి, వంటి కనీస మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో మండలంలోని సీతారాంపురం పంచాయితీ, ధర్మన్ననగర్, వలస అదివాసియులు గురువారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఎండి యూసఫ్ మాట్లాడుతూ ధర్మన్నగర్ గ్రామంలో గత ముప్పై సంవత్సరాలుగా 50 ఆదివాసీ కుటుంబాలు నివాసముంటున్నాయని, వారికి కనీస మౌలిక వసతులైె కరెంట్, తాగునీరు, రహదారి సౌకర్యాలు లేకుండా దుర్భరమైన స్థితిలో ఉన్నారన్నారు. పన్నెండు సంవత్సరాల క్రితం కరెంట్ లైన్ ఏర్పాటు చేసిన అటవీ శాఖ వరకు అభ్యంతరం తెలపడంతో మధ్యలోనే నిలిచిపోయిందన్నారు. ప్రభుత్వం వారికి విద్య, వైద్యం, తాగునీరు, కరెంట్, రహదారి వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కునంనేని సమస్యల పరిష్కారానికి అశ్వారావు పేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, దృష్టికి తీసుకువెళతానని, అటవీశాఖ అధికారులతో మాట్లాడి విద్యుత్తు లైన్ ఏర్పాటు చేసేలా చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కునంనేని కి సీపీఐ మండల సమితి తరపున ధన్యవాదాలు తెలిపారు.

## వడదెబ్బకు వ్యక్తి మృతి



**టేకులపల్లి, ఏప్రిల్18,ప్రజాజ్యోతి:**

వడ దెబ్బకు ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం జరిగింది. ప్రతి రోజు వ్యవసాయ కూలీ పనులకు వెళ్తున్న వ్యవసాయ కూలీ వడదెబ్బ కారణంగా రెండు రోజుల క్రితం హస్పటల్ లో చేరి మండలం చింతోని చెలక గ్రామానికి చెందిన సూర్ణపాక లక్ష్మయ్య(52) అనే వ్యవసాయ కూలీ ప్రతి రోజు పనులకు పోయేవాడు. ఈనెల 16న ఉదయం కూలీ పనులకు పోయి వడదెబ్బ కారణంగా సాయంత్రం 5 గంటల సమయంలో మార్గం మధ్యలో అస్వస్థతకు గురి కావడంతో స్థానికుల సహాయంతో కొత్తగూడెం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## భద్రాచలం దేవస్థానం అధికారుల సేవలు బేష్

**- భక్తులకు అసౌకర్యం కలవకుండా నవమి వేడుకలను విజయవంతం చేశారు**

**- కలసి వచ్చిన స్వచ్ఛంద సంస్థలకు ధన్యవాదాలు**

**- దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు**



**భద్రాచలం, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి**

భద్రాచలంలో రెండు రోజులు పాటు జరిగిన శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు విజయవంతంగా నిర్వహించారని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. స్వామివారి వేడుకలు అత్యంత వైభోగంగా నిర్వహించుటలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పోటీపడి వారికి అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు. చర్యలు చేపట్టారని, సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చినప్పటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సౌకర్యాలు కల్పించారని ఆయన తెలిపారు. మహోత్సవ వేడుకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసిన పాత్రికేయులను ఆయన అభినందించారు. వేడుకలు తిలకించేందుకు దేవస్థానం ఆన్లైన్ ద్వారా ప్రత్యేకంగా టికెట్ విక్రయాలుకు చేపట్టిన చర్యలను ఆయన అభినందించారు. స్వామివారి వేడుకలు వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించామని భద్రాచలం రాలేని భక్తులు ప్రపంచ వ్యాప్తంగా టివిలు, సోషల్ మీడియా ద్వారా వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారని అన్నారు. ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాలు తలంబ్రాలు ఆనవాయితీగా వస్తున్నదని, ఆ క్రమంలోనే సీతారాముల కల్యాణం రోజున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మహా పట్టాభిషేకం వేడుకలకు రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలాగే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో జిల్లా యంత్రాంగం పనిచేసి వేడుకలను విజయవంతం చేశారని అన్నారు. శ్రీరామనవమి రోజున కళ్యాణం ముగిసిన తదుపరి భద్రాచలంలో 60 తలంబ్రాలు కౌంటర్లు ఏర్పాటు ద్వారా అలాగే ఆర్టీసీ బస్సులలో భక్తులకు ఉచితంగా పంపిణీ చేశామని అన్నారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న స్వామి వారి తలంబ్రాలు కొరియర్, పోస్టల్, కార్గో ద్వారా పొందేందుకు దేవస్థానం భక్తులకు అవకాశం కల్పించారని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. భద్రాద్రి వచ్చిన భక్తులుకు స్వచ్చంద సంస్థలు పెద్ద ఎత్తున సేవలు అందించి మంచినీళ్లు, మజ్జిగ, అన్నదానం చేసారని వారి సేవలను కొనియాడారు.

## జిల్లా సమన్వయకర్తగా లక్కినేని

**ఇల్లందు, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి:**



బిఆర్ఎస్ జిల్లా సమన్వయ కర్తగా టేకులపల్లి పిఏసిఎస్ డైరెక్టర్ లక్కీనేని సురేందర్ రావును గురువారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నియమించినట్లు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ తెలిపారు.

## ఈ నెల 22 న ములకలపల్లి శివాలయం ద్వితీయ వార్షికోత్సవం

**- ఆలయ ధర్మకర్త నరాటి ప్రసాద్**

**ములకలపల్లి, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి:**




ములకలపల్లి శివాలయం ప్రతిష్ట జరిగి రెండు ఏళ్ళు కావస్తున్న సందర్భంగా ఈ నెల 22న ద్వితీయ వార్షికోత్సవం నిర్వహిచనున్నట్లు ఆలయ ధర్మకర్త నరాటి ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షికోత్సవం సందర్భంగా శివాలయం లో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 22 సోమవారం ఉదయం 10 గంటలకు గ్రామం లో ప్రతి ఇంటి నుండి మహిళలు పసుపు చీర. పసుకు బట్టలు ధరించి 108 కలశాలతో ఇంటి నుండి పరిశుద్ధ గంగా జలం తీసుకొని వచ్చి శివాలయం లోని దేవతా మూర్తులకు శిఖరంకు అభిషేకం చెయ్యాలన్నారు. అనంతరం స్వామివారికి అభిషేకాలు పత్యేక పూజలు, రాత్రి 7 గంటలకు శివ పార్వతుల కళ్యాణం నిర్వహించడం నిర్వహిస్తారని, ఇటీవల నూతనంగా పెండ్లి అయిన జంటలు కళ్యాణం లో కూర్చొని పరమ శివుని కృపా కటాక్షం పొందు అదృష్టంను స్వంతం చేసుకొని ఆశీస్సులు పొందాలని కోరారు. కళ్యాణం అనంతరం మహా అన్న ప్రసాదం వితరణ కలదని, యావన్మ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వార్షిక బ్రమ్మోత్సవాలను జయప్రదం చేయగలరని కోరారు.

# శ్రీ షిర్డీసాయిబాబా మందిరాలలో ప్రత్యేక పూజలు

– అభిషేకాలు, అన్నదానాలలో భారీగా పాల్గొన్న భక్తులు





**అశ్వారావుపేట, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి:**

మండలంలోని షిర్డీసాయిబాబా మందిరాలలో ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు. వినాయకపురం గ్రామంలో ఉన్న షిర్డీసాయి బాబా మందిరంలో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అశ్వారావు పేట లోని జంగారెడ్డిగూడెంరోడ్డులో ఉన్న శ్రీ జ్ఞానసాయిబాబా మందిరంలో కొలువుదీరిన సాయినాథునికి మందిర అర్చకులు శుభం దీక్షిత్ ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటలకు బాబా మేలుకొలుపుతో ప్రారంభమైన పూజలు 5 గంటల15 నిమిషాలకు కాకడహారతి 6 గంటలకు బాబాకు పంచామృత అభిషేకాలు నిర్వహించి పూలమాలలతో అలంకరించారు.ప్రత్యేకపూజలు, అష్టోత్తరం జరిపి భక్తులకు దర్శనానికి అనుమతించారు. మధ్యాహ్నహారతి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈఅన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. రాత్రి 7 గంటలకు పల్లకిసేవచేసి, 8:30గంటలకు బాబాపవళింపు సేవను (శేజ్ హారతి) కొనసాగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీసాయి సేవ సమితి సభ్యులు పంబిహరిబాబు, పృధ్వీ, కోనేరు మురళీ కృష్ణ, కర్నాటి శ్రీనివాస రావు,రమాదేవి,స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# మనువాద ఫాసిజానికి వ్యతిరేకంగా జరిగే సదస్సును విజయవంతం చేద్దాం




**టేకులపల్లి, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి:**

మనువాద ఫాసిజానికి వ్యతిరేకంగా జరిగే సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో –కన్వీనర్ అధ్యక్షన మంతెన సంజీవరావు, జిల్లా నాయకులు లక్ పతి, ఎట్టి ప్రసాద్ లు కోరారు. గురువారం తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్ ) కరపత్రాలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వం అత్యంత పాసిస్టు పాలన కొనసాగిస్తూ ప్రజల మధ్య అంతరాల సృష్టించిందన్నారు. దేశ సంపద కొంతమంది కార్పొరేటర్ శక్తులకు కేంద్రీకరించే విధంగా మోడీ ప్రభుత్వం నిర్ణయాలు ఉన్నాయని ఆరోపించారు. మూడోసారి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని సైతం మారుస్తానని బాహటంగానే బిజెపి నేతలు చెబుతున్న దుస్థితి నెలకొందని పేర్కొన్నారు. మూడోసారి అధికారంలోకి వస్తే పేద ప్రజల మనగడ, కష్టం, స్వేచ్ఛ వాతావరణం, మనువాదం ముసుగులో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులుగా రాబోతున్నాయని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వానికి అడ్డుకట్ట వేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన బాధ్యత భారత దేశ ప్రగతిశీల శక్తులపై ఉందని తెలిపారు. మోడీ ప్రభుత్వం కొనసాగిస్తున్న అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లవలసిన బాధ్యత ప్రజలు మరింత చైతన్యవంతం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈనెల 28న హైదరాబాద్ భాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ప్రజా సంక్షేమమే జలగం ధ్యేయం

- జలగం సేవలు.... తరం తరం నిరంతరం
- ఇల్లు కాలిపోయిన బాధ్యత కుటుంబానికి ఆర్థిక చేయూత
- ఘనంగా జలగం వెంకట్రావు జన్మదిన వేడుకలు







**అశ్వారావుపేట,ఏప్రిల్18, ప్రజాజ్యోతి:**

ప్రజాసంక్షేమం దృష్ట్యా అభివృద్ధి చేయడంలో జలగం వెంకట్రావు ప్రత్యేకమని నిరంతరం జలగం కుటుంబ సేవలు ప్రజలకు చేరుతూనే ఉంటాయని జలగం యువసేన నాయకులు చిక్కం గోపాలకృష్ణ అన్నారు. జలగం వెంకట్రావు జన్మది నం సందర్భంగా గురువారం పట్టణం లోని శ్రీ లక్ష్మీ శ్రీనివాస టాకీస్ ఆవర ణంలో జలగం అభిమానులు, బిజెపి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి, కొత్తగూడెం నియోజకవ ర్గాలకు శాసన సభ్యులుగా పనిచేసిన జలగం వెంకట్రావు ప్రజలకు దీర్ఘ కాలిక ప్రయోజనాలు ఆశించి ఆయన చేసిన అభివృద్ధి ఫలాలు ఇప్పుడు ప్రజలకు అందుతున్నాయి అన్నారు. జిల్లాలో ఇప్పటికీ మారుమూల పల్లెల్లో సైతం ఆపద వస్తే ఆదుకునే వ్యక్తిత్వం జలగం కుటుంబనిదని ఎప్పటికీ నిరంతరం జలగం సేవలు ప్రజలకు అందుతూనే ఉంటా యన్నారు. ఇల్లు కాలిపోయిన బాధ్యత కుటుంబానికి ఆర్థిక చేయూత తమ అభిమాన నాయకుడు జలగం వెంకట్రావు జన్మదిన సందర్భంగా మెరుపు కాలనీలో ఇంటి వల్ల అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన పాలయ కుటుంబానికి జలగం అభిమానులు రూ . 7వేలు ఆర్థిక సహాయం అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మెట్ట వెంకటేష్ కుమార్ రాజా రాజేష్ రాయుడు ఆంజనేయులు నూనె హనుమంతరావు, పలువురు జలగం అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ ఉనికి కోసమే కాంగ్రెస్ పై అసత్య ప్రచారాలు

- ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన కాంగ్రెస్ దే గెలుపు
- మెజారిటీ యంపి సీట్లను సాదించాలి
- రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం
- నేడు జరిగే బలరాం నామినేషన్ కు సియం హాజరు
- లక్ష మందితో ర్యాలీగా నామినేషన్
- అధిక సంఖ్యలో తరలిరావాలి: రాష్ట్ర మంత్రి తుమ్మల





**ఇల్లందు, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి:**

బిజెపి, బిఆర్ఎస్ లు కేవలం ఉనికి కోసమే కాంగ్రెస్ పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ తుమ్మల నాగేశ్వరరావు లు పేర్కొన్నారు. గురువారం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన రాష్ట్రంలో అత్యధిక యంపి స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అత్యధిక మెజారిటీ యంపి సీట్లను సాధించి యువనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే మన లక్ష్యమన్నారు. నేడు జరిగే కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నామినేషన్ కార్యక్రమానికి సియం రేవంత్ రెడ్డి హాజరు కావడం జరుగుతుందని తెలిపారు. లక్ష మందితో ర్యాలీగా నామినేషన్, అనంతరం జరిగే బహిరంగసభకు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. 400 యంపి సీట్లు గెలుస్తామని ప్రగల్బాలు పలుకుతున్న బీజేపీ, అసలు 400 సిట్లలో బీజేపీ పోటీ చేయడం లేదని ఆరోపించారు. బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలిపోతుందని అనడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. మే 13న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు నిరంతరం కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ అమలును ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో ఇల్లందు నియోజకవర్గంలోని అత్యధిక మెజార్టీ వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. అనంతరం మహిళా కాంగ్రెస్ నేతలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షుడు పోదెం వీరయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యదళ్ళపల్లి అనసూయ, మాజీ యంపిపి మోకాళ్ళ వెంకటమ్మ, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి, వార్డు కౌన్సిలర్లు పత్తి స్వప్న, అంకెపాక నవీన్, కొక్కు నాగేశ్వరరావు, వార రవి, పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్, సుదర్శన్ కోరి, జానీ, మహిళా నేతలు, యంపిటీసిలు, మాజీ సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లో చేరిన లక్కినేని




**టేకులపల్లి, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి:**

టేకులపల్లి పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు గురువారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరగా పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంకమ్మ తల్లి తిరునాళ్ళ గోడ పత్రికలను ఆవిష్కరించిన గవర్నర్

**భద్రాచలం, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి**




తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ను ఆలయ అభివృద్ధి ప్రదాత, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు భద్రాచలంలోని ఐటిసి అతిథి గృహంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అంకమ్మ తల్లి తిరునాళ్లకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆహ్వాన గోడ పత్రికను ఆవిష్కరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో వేచ్చేసి ఉన్న శ్రీ శ్రీ అంకమ్మ తల్లి తిరునాళ్ళ ఈనెల 18 అర్ధరాత్రి నుండి 23వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగుతుందని, ఆలయ సందర్శానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తారని తెలిపారు. అనంతరం దేవాలయ ప్రాముఖ్యతను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆలయ అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ హనుమంతరావు, రాష్ట్ర గవర్నర్ సంయుక్త కార్యదర్శి భవాని శంకర్, ప్రముఖ ఆధ్యాత్మిక వ్యక్త దైవజ్ఞ శర్మ, భద్రాచలం రామాలయం కార్య నిర్వహణ అధికారి రమాదేవి ఉన్నారు.


## హజరత్ నాగుల్ మీరా మౌల చాన్ దర్గా షరీఫ్‌లో

# శ్రీ రాముడి పట్టాభిషేకం


**ఇల్లందు, ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి:**


ఇల్లందు సత్యనారాయణపురం హజరత్ నాగుల్ మీరా మౌల చాన్ దర్గా షరీఫ్ లో శ్రీ రాముడి పట్టాభిషేకం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సత్యనారాయణ పురం హాజరత్ ఖాసిమ్ మౌలా చాన్ దర్గాలో ఏ కార్యక్రమం జరిగిన కులమతాలకు అతీతంగా భక్తులు హాజరవుతుంటారు. ముఖ్యంగా దర్గా ఉర్సు ఉత్సవాలు ఇల్లందులో జరిగే విదంగా ఎక్కడ చేయరనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదనే చెప్పొచ్చు. ప్రతి సంవత్సరం దర్గాలో సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాలను సైతం అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. హనుమా సమేత సీతారాముల విగ్రహాలతో శ్రీరామ నవమి నిర్వహించి పట్టాభిషేకం సైతం ఎంతో ఘనంగా నిర్వహించారు. కులమాతాలకు అతీతంగా భక్తులు ఈ వేడుకలో భాగస్వాములు అయ్యారు.












# రాజ్యాంగానికి అందరూ కట్టుబడి ఉండాలి: ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి

**ఇల్లందు, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి:**



రాజ్యాంగానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు, జిల్లా కోర్టు ఆదేశాల మేరకు స్థానిక ఇల్లందు కోర్టు ఆవరణంలో న్యాయ చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ రాజ్యాంగంలో మహిళలకు కల్పించిన కొన్ని ముఖ్యమైన చట్టాలను తెలుసుకోవాలని సూచించారు. రాజ్యాంగంలో పోలీసులు మహిళల పట్ల ఎలా వ్యవహరించాలో వివరించారు. సూర్యాస్తమం తర్వాత ( మహిళ పోలీసు అధికారి హాజరు కాకపోతే ) మగవారితో కలిసి లేని స్త్రీని ఆమె కారు నుండి దిగమని పోలీసులు అడగలేరన్నారు. అదేవిధంగా అత్యవసరమైతే తప్ప మహిళలను (సాయంత్రం 6 గంటల తర్వాత, ఉదయం 6 గంటలలోపు) మహిళలను అరెస్టు చేయలేరని పేర్కొన్నారు. ఒక మహిళను ఒక మహిళ అధికారి మాత్రమే అరెస్టు చేయాలని, పోలీసు అధికారి స్త్రీని శారీరకంగా తాకకూడదన్నారు. ఒక (మహిళ అధికారి లేనప్పుడు ఆమెను అరెస్టు చేయవలసి వచ్చినప్పటికీ ) విచారణ కోసం ఒక మహిళను పోలీస్ స్టేషన్ కు పిలువలేరని, పోలీస్ అధికారి ఆమె ఇంటికి మహిళ అధికారులతో సాధ్యమైనంత వరకు వెళ్లాలని తెలిపారు. పోలీస్ విచారణ సమయంలో ఒక న్యాయవాది మీతో ఉండవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భూక్య రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కాంపెల్లి ఉమామహేశ్వరరావు, న్యాయవాదులు పైలా జయప్రకాష్, మారే మురళీకృష్ణ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలకు డుమ్మా కొట్టిన ఉపాధ్యాయుడు

*– విద్యార్థులకు దగ్గరుండి పరీక్ష రాయించిన పే సెంటర్ హెచ్ఎం*



**ములకలపల్లి, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి:**

బాధ్యతగా వ్యవహరించాల్సిన ఓ ఉపాధ్యాయుడు పరీక్షల సమయంలో పాఠశాలలో విధులకు డుమ్మా కొట్టిన సంఘటన ములకలపల్లి మండలం లోని తిమ్మంపేట పంచాయతీ ఆనందపురం ఐటీడీఏ పాఠశాలలో గురువారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. విద్యార్థులకు 5వ తరగతి పరీక్షలు జరుగుతుండటంతో ఆనందపురం ఐటీడీఏ పాఠశాలలో ఉపాధ్యాయుడు పాఠశాలకు రాకుండా అక్కడే ఉన్న అంగన్వాడీ టీచర్ను విద్యార్థులకు పరీక్ష నిర్వహించాలని కోరడంతో ఆమె నిరాకరించింది. ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నతాధి కారులకు ఫిర్యాదు చేశారు. అయితే ఈ సంఘటన విషయం తెలుసుకున్న అధికారులు వచ్చి చూడగా పాఠశాలలో ఉపాధ్యాయుడు కనిపించలేదు. కారణం తెలుసుకునేందుకు ఆ ఉపాధ్యాయునికి ఉన్నతాధికారులు ఫోన్ చేసినా స్పందించలేదు. అయితే అక్కడ తనిఖీకి వచ్చిన ఉన్నతాధికారి విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. అయితే విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం ఉపాధ్యాయుడు ఎప్పుడూ సరైన సమయానికి పాఠశాలకు రారని, విద్యాబోధన కంటే చారవాణి లోనే ఎక్కువ సమయం గడుపుతారని వచ్చిన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పే సెంటర్ ప్రధానోపాధ్యాయులు కె. వెంకటేశ్వర్లును వివరణ కోరగా ఆనందపురం పాఠశాల ఉపాధ్యాయుడు గురువారం పాఠశాలకు రాలేదని విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా ఫిర్యాదు వచ్చిందని, పరీక్షల సమయంలో ఇలా చేయడంతో తానే స్వయంగా పాఠశాలకు వెళ్లి తనిఖీ చేయగా ఉపాధ్యాయుడు లేనట్లు గుర్తించి దగ్గరుండి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని ఐటీడీఏ పీవో, విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర ఆహ్వానం



**భద్రాచలం, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి**

భద్రాచలం పట్టణంలోని అల్లూరి సీతారామరాజు కాలనీలో కొలువై ఉన్న శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయంలో గత 14 సంవత్సరాలుగా వనదేవతల ఆశీస్సులు, కృపాకటాక్షాలతో భక్తులచే సంప్రదాయంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతున్న శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర మహోత్సవ ఆహ్వానమును భద్రాచలం ఎంఎల్ఏ శ్రీ తెల్లం వెంకట్రావుకు ఆలయ ధర్మకర్తలు మరియు జాతర నిర్వాహకులు కుంజా ధర్మారావు, కుంజా సంతోష్ కుమార్, కుర్సం విశ్వశాంతి అందచేశారు. ఈ గిరిజనుల ఇలవేల్పుల జాతర ది. 22-04-2024 నుండి ది. 24-04-2024 మూడు రోజుల వరకు ఘనంగా నిర్వహించబడుతుందని, కావునా శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల దైవ సేవలో భక్తులందరూ మనస్ఫూర్తిగా భాగస్వాములు కాగలరని ఆశిస్తున్నామని జాతర నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నం రమాకాంత్, చిట్టిబాబు, పుల్లగిరి నాగేంద్ర, ఎండి నవాబ్, బంబోతుల రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.